


# సీఎం రేవంత్ రెడ్డితోనే క్రీడలకు ప్రోత్సాహం

- చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలి
- స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 28:** గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్-2025 పోటీలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం జరిగిన ముగింపు వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీఎస్ కేడీప అధ్యక్షుడు, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కియో అధ్యక్షుడు భరత్ శర్మ, వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలను ప్రోత్సహించే విధంగా మండల, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని సభాపతి గడ్డం ప్రసాద్ తెలిపారు. క్రీడలలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ఇంత గొప్ప పోటీలు



నిర్వహించుకోకపోవడం చాలా శోచనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను హైదరాబాద్ వేదికగా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 29 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 1500 మంది క్రీడాకారులతో ఘనంగా కరాటే పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఈ పోటీల ద్వారా మన అథ్లెట్ల అంకితభావం, నైపుణ్యాన్ని భారతదేశం అంతటా కరాటే సమాజాన్ని బలోపేతం చేస్తుందని వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ విజేత బాక్సర్ నిఖత్ జరీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ మూగల రఘునందన్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు భరత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నితిన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు





**హైదరాబాద్ మార్చి 28 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం, దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు సంవత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం, దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జూభయ్యా, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.




నవభూమి
తెలంగాణ
అనుబంధం
29 మార్చి ,2025 శనివారం పేజిలు:3
www.epaper.navabhoomi.in


# కోర్టును తప్పుదారి పట్టించి అక్రమంగా పొందిన ఫైనల్ డిక్రీలు చెల్లవు

- శంషిగూడ సర్వేనెంబర్ 57 సుబ్బారావు 7 ఎకరాల భూవివాదంపై హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు
- 2011లో హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఫైనల్ డిక్రీ తీర్పు రద్దు
- OSA no.2/2024 (C.S.NO.7 of 1958) ద్వారా దాఖలైన అప్పీల్
- భూ మాఫియాలకు గుణపాఠం చెప్పిన న్యాయస్థాన తీర్పు
- న్యాయవ్యవస్థను మోసం చేయడం కుదరదన్న హైకోర్టు

5

**భూమి శ్రీనివాస రెడ్డి-కూకట్‌పల్లి నవభూమి ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కూకట్ పల్లి మండలం శంషీగూడ గ్రామ సర్వే నంబర్ 57 లోని సుబ్బారావుకు చెందిన 7 ఎకరాల ప్రభుత్వ భూమిపై అక్రమంగా పొందిన ఫైనల్ డిక్రీ రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ శ్రీ సుజయ్ పాల్, జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం తాజాగా ఉత్తరువులను జారీ చేసింది. 1958 సివిల్ సూట్ నెం.7 కేసులో, 2011లో అప్లికేషన్ నెం.1043 ద్వారా భూ యాజమాన్య హక్కుల కోసం దరఖాస్తు చేశారు. దీనిపై హైకోర్టు సింగిల్ జడ్జి 2011 డిసెంబర్ 30న ఫైనల్ డిక్రీ జారీ చేశారు. అయితే, ఈ తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ **OSA NO.2/2024 (C.S.NO.7 of%** 1958) ద్వారా అప్పీల్ దాఖలైంది. ఈ అప్పీల్‌లో కోర్టును తప్పుదారి పట్టించి, తప్పుడు పత్రాలతో ఫైనల్ డిక్రీ పొందారని వాదనలు వినిపించబడ్డాయి. దీంతో ఆ డిక్రీ ని హైకోర్టు ధర్మాసనం తీర్పుతో రద్దయింది. 1982లో అన్‌రిజిస్టర్డ్ అమ్మకపు ఒప్పందం ఆధారంగా భూమిని అప్పగించారని, అయితే అది చట్టబద్ధంగా చెల్లుబాటు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, రిజిస్ట్రేషన్ లేకుండా భూ హక్కులు బదిలీ కావని తేల్చింది. శంషీగూడ సర్వే నంబర్ 57 లోని భూమి అస్మాన్ జాహీ పైగ ఎస్టేట్‌లో భాగమని, సదరు భూమి ప్రభుత్వ భూమి (మక్త)గా పరిగణించబడు తుందని హైకోర్టు తేల్చిచెప్పింది. కోర్టు నియమించిన రిసీవర్-కమ్-కమీషనర్ నివేదిక ఆధారంగా భూస్వామ్య హక్కులను గుర్తించగా, దానిని నిరాకరిస్తూ ఈ భూమి ప్రభుత్వానికి చెందినదేనని స్పష్టం చేసింది. 1958లో మొదలైన ఈ భూ వివాదం, దశాబ్దాల తర్వాత న్యాయం జరిగిందని హైకోర్టు అభిప్రాయపడింది.

**తప్పుడు పత్రాలతో న్యాయవ్యవస్థను మోసం:**

సర్వేనెంబర్ 57లోని 7 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా సొంతం చేసుకోవడానికి పి. వెంకటేశ్వర రావు మామ ఐన బి. సుబ్బారావు విఫల ప్రయత్నం చేశారు. చివరికి న్యాయవ్యవస్థను మోసం చేయడానికి కూడా తప్పుడు రిజిస్ట్రేషన్లు, నకిలీ అఫిడవిట్లు సమర్పించి, ప్రభుత్వ భూమిపై హక్కులు కలిగి ఉన్నట్లు




ప్రదర్శించేందుకు ప్రయత్నించారు. అయితే తాజా హైకోర్టు తీర్పుతో వారి కుట్ర బట్టబయ లైంది. కోర్టులను మోసం చేసి, తప్పుడు పత్రాలతో భూమిని దక్కించుకోవడానికి చేసిన యత్నాలను న్యాయ స్థానం తీవ్రంగా తప్పుబట్టింది. దీంతో వెంకటేశ్వరరావు మామ అయిన బి. సుబ్బారావు ప్రభుత్వ భూమి ఆక్రమణ కోసం చేసిన ప్రయత్నం విఫలమైంది. కాగా హైకోర్టు ధర్మాసనం తాజా తీర్పు ప్రకారం...శంషిగూడ సర్వే నెంబర్ 57 లో భాగమైన 7 ఎకరాల భూమి, ప్రభుత్వ సొంతమేనని, 2011లో సింగిల్ జడ్జి ఇచ్చిన ఫైనల్ డిక్రీను రద్దు చేస్తూ, ఆ భూమిపై ఎటువంటి ప్రైవేట్ హక్కులు లేవని తేల్చి చెప్పడంతో వారికి చుక్క ఎదురయింది.

**భూ కబ్జాదారుల అరాచకాలు ఎన్నో....**

భూ కబ్జాదారులు ఇప్పటివరకు అనేక వ్యవస్థలను ప్రభావితం చేస్తూ...కిరాయి గుండాలతో ఎన్నో అరాచకాలను, దౌర్జన్యాలను స్థానికులపై ప్రదర్శించారు. ఏళ్ల తరబడి మౌలిక వసతులతో నివాసాలు ఉంటున్న ఇండ్లను పట్టపగలు జెసిబిలతో కూల్చివేస్తూ, పోలీసులతో కుమ్మక్కై ఎస్సీ, ఎస్టీ కేసులతో పాటు పదుల సంఖ్యలో అక్రమ కేసులను బాధితులపై బనాయించారు. సైబరాబాద్, బాలానగర్ డివిజన్ డిసిపి పరిధిలో ఉన్న స్థానిక పోలీస్ అధికారులు సివిల్ వ్యవహారాల్లో తల దూర్చారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వారు బాధితులను మానసికంగా వేధించారనే విమర్శలు ఉన్నాయి.

# జీఎస్టీ పథకం: పన్ను చెల్లిస్తే జరిమానా మాఫీ

**మహబూబాబాద్ టౌన్ మార్చి 28 నవభూమి:** జీఎస్టీ (సరుకులు, సేవల పన్ను) అమలులోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో (2017-18, 2018-19, 2019-20) పన్ను చెల్లింపుదారులు వివిధ సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ సమస్యల వల్ల పన్ను చెల్లింపులలో వ్యత్యాసాలు ఏర్పడ్డాయి. దీనిపై జీఎస్టీ అధికారులు పన్ను మదింపు చేసి, పన్ను, జరిమానా, వడ్డీలతో కూడిన ఉత్తర్వులను జారీ చేశారు. అయితే, పన్ను చెల్లింపుదారుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రకారం, మదింపు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లిస్తే, దానిపై విధించిన జరిమానా (పెనాల్టీ), వడ్డీలను మాఫీ చేయనున్నారు.

ఈ పథకం 2017-18, 2018-19, 2019-20 సంవత్సరాలకు సంబంధించిన మదింపు ఉత్తర్వులకు వర్తిస్తుంది. అప్పీలేట్ అథారిటీ లేదా కోర్టుల్లో ఛాలెంజ్ చేసిన కేసులకు కూడా ఈ సౌలభ్యం అందుబాటులో ఉంటుంది. అయితే, ఈ నెల 31వ తేదీ (మార్చి 31, 2025) లోపు పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. పన్ను చెల్లింపుదారులు మార్చి 31, 2025 లోపు పన్ను చెల్లించి, జూన్ 30, 2025 లోపు జీఎస్టీ పోర్టల్ ద్వారా దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది.

సెంట్రల్ జీఎస్టీ, కస్టమ్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ సందీప్ ప్రకాష్, స్టేట్ జీఎస్టీ కమీషనర్ హరిత ఈ సందర్భంగా మాట్లాడుతూ, పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడువు ముగియడానికి కేవలం రెండు రోజుల సమయం (మార్చి 31, 2025) మాత్రమే ఉన్నందున, ఆసక్తి ఉన్నవారు వెంటనే పన్ను చెల్లించాలని సూచించారు. పన్ను చెల్లింపు లేదా దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైనా లేదా మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకున్నా, సంబంధిత జీఎస్టీ అధికారులను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ పథకం ద్వారా అధిక సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు లబ్ధి పొందే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు: తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి

**చేగుంట మార్చి 28 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట పట్టణం లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఆర్ఐ సంతోష్ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు ముస్లిం సోదరులు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు సీనియర్ నాయకులు వడ్ల నవీన్ కుమార్ వెంగళరావు ఐత పరంజ్యోతి రాజు, శ్రీకాంత్ మహేష్ శ్రీనివాస్ రఫీ ముజాంబిల్, జలీల్ రహీం జుబేదా ముస్లిం సోదరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ప్రభుత్వ విద్య పట్ల సీఎం కపట ప్రేమ

■ టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 28, నవభూమి:** ప్రభుత్వ విద్యారంగం పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ఆచరణ గడప దాటడం లేదన్న సామెతను గుర్తు చేస్తున్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు. ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, అవి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల సంఖ్య, విద్యా నాణ్యత ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని, అందులో సగం అంటే 7 శాతం మాత్రమే కేటాయిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మాటల్లో మాత్రమే విద్యారంగం పై ప్రేమను ఒలకబోస్తూ, ఆచరణలో చిత్తశుద్ధి చూపాలని హితవు పలికారు. ప్రైవేట్ విద్యా సంస్థలను నిర్వహిస్తూ, ప్రైవేట్ విద్యను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య బలోపేతం గురించి మాట్లాడడం వల్ల ఏం ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు.

ప్రాథమిక పాఠశాలల్లో 5 తరగతులలో 18 సబ్జెక్టులను ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడమే విద్యా ప్రమాణాలు సాధించలేకపోవడానికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఇది ముఖ్యమంత్రికి తెలియదా? దీన్ని



తెలుసుకోవడానికి చర్చలు, పరిశోధనలు అవసరమా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వ లెక్కల ప్రకారం మంజూరు చేయాల్సిన డీఏ, పీఆర్సీలను ఇవ్వకుండా, నెల జీతాలు ఇవ్వడమే గొప్పగా చెప్పుకోవడం, అది కూడా ఒకటో తేదీన ఇవ్వడం మహాఘనతగా ప్రచారం చేసుకోవడాన్ని తాము ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలతోనే ఎన్నికల్లో పాల్గొనగలరా అని ఆయన సీఎంను ప్రశ్నించారు. విద్యారంగంపై ముఖ్యమంత్రి మాటల్లో చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేసి, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల పిల్లలందరినీ ఒకే బడిలో చదివించాలని ఆయన సూచించారు. అలా చేస్తే ప్రభుత్వ బడులు వాటంతట అవే బాగుపడతాయని, చేయాల్సిన పనులు చేయకుండా మొసలి కన్నీరు కారిస్తే మార్పు రాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, వివిధ మండలాల బాళీధ్యులు విద్యాసాగర్, లింగారెడ్డి, ఏ. గోవర్ధన్, కార్తీక్, మోహన్, మురళి పాల్గొన్నారు

# రైతుల ఉసురుపోసుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

■ రైతులకు వెంటనే సంపూర్ణ రుణమాఫీ చేయాలి

■ రైతుల పక్షాన భాజపా పోరాటం చేస్తుంది

■ భాజపా ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**మెదక్ ప్రతినిధి నవభూమి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల లో రైతుల కు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేశ్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం రైతు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరుతో మోసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు అయి 15 మాసాలు గడుస్తున్నా ఇప్పటికి రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగడం లేదన్నారు. అలాగే రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇప్పటికి పూర్తి స్థాయిలో అమలు చేయడం లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రైతు కూలీలకు 12వేలు వేస్తామని ఇప్పటికే ఎందుకు వేయడం లేదని రూ. 20,650 కోట్లు



మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని ఇంకా 60 శాతం కావల్సి ఉందన్నారు. ప్రభుత్వంవిద్యుత్ సరిగ్గా ఇవ్వకపోవడంతో పంటలు ఏండు తున్నాయని ప్రభుత్వం వెంటనే విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.మెదక్ ఎమ్మెల్యే గెలిచిన మూడు మాసాల్లోనిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరిలను తెరిపిస్తామని కమిటీ వేసినట్లు ప్రకటించి నేటికి ఎలాంటి చలనం లేదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంవెంటనే ఫ్యాక్టరీలను తెరిపించాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఇప్పటి వరకు 3వందల55మంది రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని తెలంగాణ లో అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని ఆరోపించారు.రైతులను ఆదుకోకుంటే పెద్దఎత్తున పోరాటం చేస్తామాని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,ఇతర జిల్లాల నాయకులు ఉన్నారు.

# బిల్లుల కోసం సీఎంకు పోస్ట్ కార్డు ద్వారా విన్నపం: సర్పంచుల నేత రాజిరెడ్డి

**పరిగి,మార్చి 28 (నవభూమి)-** గ్రామాల అభివృద్ధి కి అప్పులు తెచ్చిఖర్చు చేసిన మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని "పోస్ట్ "కార్డుల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి కి విన్న వించినట్లు వికారాబాద్ జిల్లా సర్పంచుల నేత కె రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పక్ష హోదాలో శాసన సభ ఎన్నికల ముందు ప్రచారం లో గౌరవ రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కి నిధులు వెచ్చించిన సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులు కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంబడే చెల్లించి సర్పంచులను కడుపులో పెట్టుకొని చూ సుకుంటామని చెప్పారనికానీ ప్రభుత్వం ఏర్పడి పదిహేను నెలలు గడుస్తున్నసర్పంచులకు రావలిసిన పెండింగ్ బిల్లుల మాట ఊసే లేదని రాజిరెడ్డి ప్రస్తావన చేస్తూ రాష్ట్ర సర్పంచ్ల ఐకాసా పిలుపు మేరకు పలువురు సర్పంచులతో కలిసి "పోస్ట్ కార్డు "ఉద్యమం చేపట్టారు గ్రామాల వారీగా సర్పంచ్లు తమకి గ్రామపంచాయతీ లద్వారా రావాల్సిన బకాయిల వివరాలను నమోదు చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం కు పోస్ట్ చేసినట్లు రాజిరెడ్డి



చెప్పారు ప్రభుత్వం ఇప్పటికైనా అలోచించి వేల మంది సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని సీఎం రేవంత్రెడ్డి వారి మంత్రి వర్గం కు విజ్ఞప్తి చేస్తున్నట్లు రాజిరెడ్డి చెప్పారు

## నల్ల బ్యాడ్జీలతో నిరసన చేసిన ముస్లిం సోదరులు



**చేగుంట మార్చి 28 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కా రాజ్ పేట్ గ్రామంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశానుసారం శుక్రవారం రోజున నమాజ్ తరువాత బడి మసీద్ దగ్గర ముస్లిం సోదరులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ చట్టం 2024 కు నిరసనగా నల్ల బ్యాడ్జి కట్టుకొని ఫ్లకార్డుతో నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సమీ ఉర్ రెహమాన్ అడ్వకేట్ ఉబేదుర్ రెహమాన్ , గ్రామ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్‌లి లిబాబర్ గోరి మైనారిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ సమద్ ,మాజీ దక్షిణ భారత్ మానవ హక్కుల అధ్యక్షులు సయ్యద్ నియర్ గోరి , బి ఆర్ ఎస్ మండల యువజన నాయకుడు మహమ్మ ద్ హాషాం మోహిఉద్దీన్ జునేద్ మరియు గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## చేపల వేటకు వెళ్లి పిల్లి కృష్ణ కాంత్ మృతి



**రాయపర్తి మార్చి 28(నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలోని పిల్లి సత్యనారాయణ స్వరూప కుమారుడు పిల్లి కృష్ణ కాంత్ (29 ) రాయపర్తి మండల కేంద్రంలో 25/ 3 /2025 మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఇంటి నుండి చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులందరూ ఆందోళనతో ఆ రోజు నుండి వెతుకుతుండగా ఈరోజు 28/ 3 /2025 ఉదయం 7:30 నిమిషాలకు రాయపర్తి శివారులో నీ రిజర్వాయర్ నుండి వచ్చు నీళ్లలో పిల్లి కృష్ణకాంత్ మృతదేహం తేలియాడుతూ ఉండగా మరియు వలలో చిక్కి ఉండగా రాయపర్తి గ్రామస్తులు పూజారి సాగర్ సన్నాఫ్ రాములు మరియు కావటం ఎలా స్వామి సన్నాఫ్ రామచంద్ర శవాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియపరచగా కుటుంబ సభ్యులు గుర్తించి మా కుమారుడు చాపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని. ఎవరి మీద కూడా అనుమానం లేదని వ్యక్తపరచడం జరిగిందని ఈ కేసును రాయపర్తి ఎస్. హెచ్. ఓ. కొంగ శ్రావణ్ కుమార్ పిల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేయడం. జరిగింది

# శాంతి ,సత్యం న్యాయం, సహనం, సామరస్యతల కలయికే రోజా (ఉపవాసం)- ఝూన్సీ రాజేందర్ రెడ్డి

### ■ మజ్జిద్-ఏ -నూరు సదర్ సాబ్ ఎండి హుస్సేన్ ఏర్పాటు చేసిన దావతే ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి మార్చి 28 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన%శీ% సందర్భంగా.. మస్జీద్- ఏ-నూర్ సదర్ సాబ్ మహమ్మద్ హుస్సేన్ గ ఏర్పర్చిన ఇస్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి విందులో పాల్గొన్నబి

అనంతరంరాయపర్తి మండలం జగన్నాథ పల్లి గ్రామంలో, రాయపర్తి మండలం ముఖ్య నాయకులు శ్రీ నంగునూరి అశోక్ కుమార్ , ఏర్పాటుచేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు అందరితో కలిసి, సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఆప్యాయత అనురాగాలతో ఫలహారాలు తినిపించి, సామూహిక విందు స్వీకరించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

విందులు ఏర్పాటు చేసిన నిర్వాహకులనూ సన్మానించి, అభినందనలు తెలిపారు,

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితాన్ని సౌధాన్ని సత్యం న్యాయం ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు ఉపయోగపడే సాదరమే ఉపవాస వ్రతమని నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు, మత సామ్రాస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు, త్వరలో రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ అద్భుతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు మరియు ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాయపర్తి మండల పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కొంగ శ్రావణ్ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు ఖర్జూర ఫలాలు తినిపించడం జరిగింది. మరియు ఉపవాసం యొక్క గొప్పతనం మరియు రంజాన్ గురించి ముస్లిం సోదరులతో పాలు పచుకోవడం జరిగింది పేర్కొన్నారుబి

ఈ కార్యక్రమంలో బిల్లా సుధీర్ రెడ్డి, హమ్యా నాయక్, ఈదుల కంటి రవీందర్ రెడ్డి ,ఆకుల సురేందర్రావు, పిల్లి మహేందర్ రెడ్డి, వనజ రాణి, గోవర్ధన్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, ఉండి ఉస్మాన్ ఎండి నయం రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సాయి మరియు మస్జిదే -నూర్ -సదర్ సాబ్ మొహమ్మద్ హుస్సేన్ మరియు అలంగిరి మజీద్ సదర్సాబ్ అంజద్ ఖాన్ నూర్ ఏ మస్జీద్ మౌలి సాబ్ అలంగిరి మౌలి సాబ్ మరియు నయాబ్ సదర్ గౌస్ ఖాన్ ,ఎండి నయీమ్, అబ్దుల్ రహీం టీచర్, ఎండి ఉస్మాన్ ఎండి చాంద్, అఫ్రోజ్ ఖాన్, ఫెరోజ్ ఖాన్ ,ఎస్కే రఫీక్, అక్బర్ ఎండి, యూసఫ్ ఎండి ,రజాక్ ఎండి, ఇక్బాల్ ఫయాజ్ ఎండి ఫెరోస్ ఎండి అఫ్రోజ్, ఎండి షకిల్, ఎండి చోటు, ఎండి ఫయాజ్ ,ఎండి అక్బర్, ఎండి అప్సర్ ,ఎండి రఫీ ,ఎండి మహమూద్, యాకుబ్ పాషా, బాబు, గుంశా వలి, సమీర్ ఖాన్ రెహమాన్ సాబ్ భాష మియా అబ్దుల్ రెహమాన్ ఎండి చాంద్, మొహీం న్ భాష ఎండి షకిల్, జహీర్ ,మనన్, సమీర్ మరియు అమీర్ అబ్దుల్లా, ఎండి అహ్మద్, ఎండి పాషా ,ఎండి రఫీ ,ఎండి సలీం, ,వలి ఎండి అఫ్రోజ్ ఎండి చాంద్ , రఫీ సాహెబ్ ండి, ఎండి ఖమ్రుద్దీన్ ,ఎండి అస్గర్ అలీ,సర్వర్ , ఎండి సాజిత్ ,ఎండి రఫీ, మైనుద్దీన్ షన్ను ఎండి లాలు మియా, ఎండి మస్తాన్, ఎండి అప్సర్ ఎండి అజ్గర్ ఎండి అష్రాఫ్ అలీ ఫెరోస్ ఎండి జహంగీర్ ఎండిఎఫ్, వాజిద్, అబూబకర్ ఎండి షఫీ ఎండి కుమార్ భాయ్ ఎండి మహమూద్, ఫయాజ్ ఎండి అఫ్రోచ్ ఎండి రఫీ ఎండి సలీం అలీ సాహెబ్ ఎండి షకిల్ ,ఎండి రెహాన్ ఎండి మహమూద్ ఎండి, యూసఫ్ ఎండి మైను ఇలియాస్, ఖలీల్ మండల ముస్లిం సోదరులు,మండల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.












# డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్‌కి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

### ■ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన కిషన్ లాల్ రాజ్ పుత్

**మహబూబాబాద్ టౌన్ మార్చి 28 నవభూమి ప్రతినిధి:** విద్యావంతుడు, స్నేహశీలి, మృదుస్వభావి, నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించి, బంజారా జాతి మనస్సుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిరస్థాయిగా చెరగని ముద్రగా నిలిచిపోవాలని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకులు మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. 10 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు డాక్టర్ రామచంద్ర నాయక్ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడని, వారికి మంత్రి పదవ ఇస్తే ప్రజల కష్టాలని తీరుతాయని అన్నారు. నిత్యం యువతను ప్రోత్సహిస్తూ, చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని, ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలనే ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అని అన్నారు. 32 లక్షల మంది ఉన్న లంబాడ జాతికి న్యాయం జరగాలంటే నిత్యం జాతి ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని, తన వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా నిలిచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అత్యధిక మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్



అని, అత్యధిక గిరిజనులకు ఉన్న నియోజకవర్గ నుండి గెలిచిన ఎమ్మెల్యే కి మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుందని రాజ్ పుత్ పేర్కొన్నారు. విద్య, వైద్యం ఆర్థిక అన్ని రంగాల మీద విశేష అవగాహన కలిగిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్, రాజకీయ దురంధరుడు అయిన ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన రెడ్యా నాయక్ పై 53000



ఓట్ల పై చిలుకు మెజార్టీ గెలిచిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇస్తే గత ఎన్నో సంవత్సరాలుగా పాలకుల ఆదరణకు నోచుకోక వెనుకబడిపోయిన డోర్నకల్, గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన డోర్నకల్ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధి చేయవలసిందిగా మల్లికార్జున కర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ విజ్ఞప్తి చేశారు. డాక్టర్ రామచంద్ర నాయక్ కు మంత్రి పదవి ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు